




ఆన్‌లైన్ పద్ధతిలో సిబ్బంది కేటాయింపు

ప్రజాశక్తి-నెల్లూరు : ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఆన్ లైన్ పద్ధతిలో సిబ్బందిని కేటాయిస్తూ రెండో విడత కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరి నారాయణన్ నిర్వహించారు. ఆదివారం సాయంత్రం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో కౌంటింగ్ అబ్జర్వర్లు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల సమక్షంలో ఆన్లైన్ లో కౌంటింగ్ సిబ్బంది కేటాయింపునకు సంబంధించి రెండోవిడత రాండ మైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌంటింగ్ అబ్జర్వర్లు నితిన్ సింగ్ బదారియా, జయేంద్ర కుమార్ విజయవత్, అభిలాష్ కుమార్ టీజీ, రిటర్నింగ్ అధికారులు చిన్న ఓబులేసు, మలోల, శీనా నాయక్, ప్రేమ్ కుమార్, డిఆర్ఓ లవన్న, ఎన్ఐసి జిల్లా సమాచార అధికారి సురేష్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్

పల్లెల్లో ఉప్పు..నిప్పు..!

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌కు నేపథ్యంలో జిల్లా వ్యాపితగాంగా ఉత్కంఠ నెలకొంది. పల్లెలు, పట్టణాల్లో ఉప్పు, నిప్పుగా పరిస్థితులు ఉన్నాయి. రేపు ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నేటి నుంచి జిల్లా వ్యాపితంగా 144 సెక్షన్ అమల్లోకి వస్తుంది. మద్యం షాపులను నేట నుంచి 4వ తేదీ సాయంత్రం వరకు మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడా ఎలాంటి అవాం చానీయ సంఘునటనలు జరగకుండా పోలీస్ అధికారులు హెచ్చ రికలు జారీ చేశారు. కౌంటింగ్‌కు వెళ్లే ఏజెంట్లతో ఎస్‌పి ఆరీఫ్ ప్రత్యేకంగా భేటి అయ్యారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు పాల్పడినా కఠినమైన చర్యలు తీసుకుంటామి హెచ్చరించారు. వైసిపి, టిడిపి, సిపిఎం, కాంగ్రెస్ పార్టీలు తమ ఏజెంట్లకు శిక్షణ ఇచ్చాయి. నగరంలోని ప్రియదర్శని ఇంజినీరింగ్ కాలేజ్‌లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్‌ను అష్టదిగ్బంధనం

- ○రేపు ఎన్నికల ఫలితాలు
- ○నేటి నుంచి 144 సెక్షన్ అమలు
- ○మద్యం షాపుల బంద్
- ○కౌంటింగ్ ఏజెంట్లకు శిక్షణ..హెచ్చరికలు..
- ○ఉత్కంఠ రేపుతోన్న సర్వేలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికలు ఫలితాల కోసం ఒక్క రోజు మెగిలింది. రేపు ఉదయం 8 గంటలకు కనుపర్తిపాడులోని ప్రియిదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలో ఎనిమిది నియోజకవర్గాలకు సంబంధించిన కౌటింగ్‌కు ఏర్పాట్లు చేశారు. గత నెల 13న జరిగిన ఎన్నికల్లో జిల్లాలో సుమారు 80 శాతం పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు 115 మంది, పార్లమెంట్‌కు 14 మంది పోటీ చేశారు. మొత్తం 129 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. టిడిపి, వైసిపి, ఇండియా బ్లాక్ అభ్యర్థులు పోటీలో ఉన్నారు. శనివారం ఎగ్జిట్ పోల్స్ జిల్లాలో మరింత ఉత్కంఠ రేపాయి. వైసిపి, టిడిపి ఎవరి ధీమాలో వారు ఉన్నారు. పట్టణ, పల్లె ప్రాంతాల్లో పార్టీల వారీగా స్నేహితులు, బంధువులు, పక్కింటి వాళ్లు విడిపోయారు. అంతా ఫలితాలపైనే చర్చలు సాగుతున్నాయి. కొందరు భారీగా బెట్టింగ్‌లు పెట్టారు. ఒక వైపు ఫలితాలతోపాటు, బెట్టింగ్ డబ్బులపైనా ఆశపెట్టుకున్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా ఎన్నికల అధికారి హరి నారా యణన్, ఎస్‌పి ఆరీఫ్ పక్కా ఏర్పాట్లు చేశారు. నేటి నుంచి జిల్లా వ్యాపితంగా 144 సెక్షన్ విధించారు. ముగ్గురుకన్నా ఎక్కువ మంది ఎక్కడా ఉండకుండా చర్యలు తీసుకున్నారు. మద్యం సేవించి ఘర్షణకు దిగే అవకాశాలు ఉండడంతో నేటి నుంచి మద్యం షాపులు బంద్ చేశారు. పోలీసులు భారీ బందోబస్తు



వివిధ రాజకీయ పార్టీల నేతలతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

ఏర్పాటు చేశారు. కౌంటింగ్ సెంటర్ వద్ద ఎవరూ చేరకుండా చర్యలు తీసుకున్నారు. ఇరుపార్టీలు గెలుపుపై ధీమాతో ఉండడంతో తీవ్ర ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి.

తొలిగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు..!

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్‌ను తొలుత కౌంటింగ్ చేయనున్నారు.రేపు ఉదయం 8 గంటల నుంచి ఈ ప్రక్రియ మొదలు పెట్టనున్నారు. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో సుమారు 25,846 పోలింగ్ జరిగింది. నెల్లూరు పార్లమెంట్ పరిధిలో 23,967 పోలయ్యాయి. ఇందులో 22,618 సర్వీసు ఓట్లు కాగ, 731 వృద్ధులు, 618 మంది వికలాంగులు, నడవలేని స్థితిలో ఉన్నవారు ఉన్నారు. నియోజకవర్గాల వారీగా కందుకూరు 2, 689, కావలి, 3635, ఆత్మకూరు 3131, కోవూరు 3210, నెల్లూరు సిటీ 3071, నెల్లూరు రూరల్ 5405, ఉదయగిరి 2827, సర్వేపల్లి 1878 ఓట్లు ఉన్నాయి. తొలుత వీటిని లెక్కిసారు. ఒక గంటలోనే ఈ ఫలితాలు వచ్చే అవకాశాలున్నాయి. పోస్టల్ బ్యాలెట్‌లో కూటమికి ఎక్కువ ఓట్లు వస్తాయని తెలుస్తోంది. తర్వాత నియోజకవర్గాల వారీగా లెక్కింపు చేస్తారు.

పార్లమెంట్, అసెంబ్లీ ఫలితాలు

ప్రియదర్శిని ఇంజి నీరింగ్ కాలేజ్‌లో పార్లమెంట్, అసెంబ్లీ కౌంటింగ్ సెంటర్లుకు ఏర్పాట్లు చేశారు. ఉదయం 8 గంటలకే రెండు ఒకేసారి ప్రారంభవుతాయి. పార్లమెంట్ నియోజ కవర్గానికి సంబంధించి కందుకూరు నార్త్ బ్లాక్ 2 ఫ్లోరు, కావలి నార్త్ బ్లాక్ 3 ఫ్లోరు, ఆత్మకూరు నార్త్ బ్లాక్: 3 ఫ్లోరు, కోవూరు నార్త్‌బ్లాక్, నెల్లూరు సిటీ, నార్త్ బ్లాక్, నెల్లూరు రూరల్ నార్త్ బ్లాక్, ఉదయగిరి నార్త్‌బాక్, సర్వేపల్లి నార్త్ బ్లాక్ 2 ఫ్లోర్‌లో కౌంటింగ్‌కు అధికారులు ఏర్పాట్లు చేశారు. అసెంబ్లీ నియోజకవర్గానికి సంబందించి కందుకూరు నార్త్ బాక్ 2వ ఫ్లోర్, కావలి నార్త్ బ్లాక్ 3 ఫ్లోర్, ఆత్మకూరు నార్త్ బ్లాక్ 3వ ఫ్లోర్, కోవూరు నార్త్ బ్లాక్ , నెల్లూరు సిటి నార్త్‌బ్లాక్, నెల్లూరు రూరల్ నార్త్‌బ్లాక్ 2వ ఫ్లోర్, ఉదయగిరి 1వ ఫ్లోర్, సర్వేపల్లి నార్త్ బ్లాక్ 1వ ఫ్లోర్‌లో నిర్వహించనడానికి ఏర్పాట్లు చేశారు

నలుగురు పరిశీలకుల నియామకం..

కౌంటింగ్‌లో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఎన్నికల సంఘం జిల్లాలో నలుగురు కౌంటింగ్ పరిశీలకులను నియమించింది. కోవూరు, నెల్లూరు సిటీ, ఉదయగిరి నెల్లూరు సిటీ పార్లమెంట్‌కు నితిన్ బదొరియాను కందుకూరు, నెల్లూరు రూరల్ , నెల్లూరు పార్లమెంట్‌కు శ్రీరామ్ కుమార్ గౌతమ్ , కావలి, ఆత్మకూరు, నెల్లూరు పార్లమెంట్‌కు అభిలాష్ కుమార్ టిజి, సర్వేపల్లి, తిరుపతి పార్లమెంట్‌కు జయంద్రే కుమార్ విజయవత్‌ను నియమించారు.



టౌన్‌షిప్ ప్రారంభంలో ఇంటూరి

టౌన్‌షిప్ ప్రారంభం

కందుకూరు : పట్టణంలోని విక్కిరాలపేట రోడ్డులో కొత్తగా ఏర్పాటు చేసిన శ్రీ చక్ర వారి సువర్ణభూమి టౌన్‌షిప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కందుకూరు నియోజకవర్గ ఎమ్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. వ్యాపారం అభివద్ధి చెందాలని, కస్టమర్ల విశ్వాసం పొందేలా కష్టపడాలని వెంచర్ నిర్వాహకులు గుళ్లా సుధాకర్, గళ్లా శ్రీను, కోట సురేంద్ర, పాదర్తి సుధీర్, మర్రిపూడి ప్రసాద్, మర్రిపూడి శ్రీను, వల్లూరు సురేష్, మాదాల గోపి లకు నాగేశ్వరరావు సూచించారు. రియల్ ఎస్టేట్ వ్యా పారంలో అడుగుపెట్టిన సందర్భంగా వారందరికీ శుభా కాంక్షలు తెలిపారు. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పలువురు సీనియర్ నాయకులు కార్యక్రమానికి హాజరై నిర్వాహకులకు బెస్ట్ విషెస్ తెలిపారు.

సిఎం జగన్‌పై రాయి దాడి కేసులో

వేముల సతీష్‌కు బెయిల్

ప్రజాశక్తి-నెల్లూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడిపై విజయవాడలో రాయిదాడి చేసిన అభియోగంపై పోలీసుల అరెస్టు చేసిన వేముల సతీష్ బెయిల్‌పై నెల్లూరు సెంట్రల్ జైలు నుంచి ఆదివారం విడుదలయ్యారు. కోర్టు ఆదేశాల మేరకు సతీష్‌కు రెగ్యులర్ బెయిల్ వచ్చిన విషయాన్ని ఆయన తరపున న్యాయ వాదులు జైలు అధికారుల దష్టికి తీసుకెల్లి అందుకు సంబంధించిన పత్రాలను సమర్పించారు. వాటిని పరిశీలించిన జైలు అధికారులు వేముల సతీష్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా వేముల సతీష్ న్యాయవాది సలీమ్ మాట్లాడుతూ ఏప్రిల్ 14వ తేదీన వేముల సతీష్ జన్మదిన సందర్భంగా సంబరాలు చేసుకుంటున్న సమయంలో అక్కడికి వచ్చిన పోలీసులు సిఎంపై దాడి జరిగిందని, ఆ ప్రాంతం నుంచి వెళ్లిపోవాలని చెప్పడంతో ఇంటికి వెళ్లి పోయామన్నారు. ఆ తరువాత రెండు రోజుల తరువాత పోలీసులు ఇంటికి వచ్చి దాడి చేసింది నువ్వేనని, అందుకు అంగీకరించాలని, సతీష్‌ను బెదిరించారన్నారు. అందుకు తాను ఒప్పుకోకపోవడంతో పోలీసులు అన్యాయంగా తమ క్లైంయిట్ ను అరెస్టు చేశారని వివరించారు. సతీష్‌కు బెయిల్ ను అడ్డుకునేందుకు కూడా రకరకాలుగా అధికార పార్టీ నేతలు కుట్ర చేశారని, హైకోర్టుకు కూడా వెళ్లారన్నారు. అక్కడ కూడా తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. ఎన్నికల్లో లబ్ధి కోసమే వైసిపి నేతలు ఇటువంటి డ్రామాకు తెరలేపారని తెలిపారు. అయినా న్యాయం గెలిచిందన్నారు.



మాట్లాడుతున్న సతీస్ తరపున న్యాయవాది సలీమ్

రాజకీయ పార్టీలు సహకరించాలి

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేసేందుకు అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు, ఏజెంట్లు సహ కరించాలని నగర నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ కోరారు. ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల ఆదేశాల మేరకు వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు, ఏజెంట్లతో కౌంటింగ్ నిర్వహణపై కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఆదివారం అవగాహన సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన వికాస్ మర్మత్ మాట్లాడుతూ జూన్ నెల 4వ తేదీన ఉదయం 8:00 గంటల నుంచి ప్రారంభమయ్యే కౌంటింగ్ ప్రక్రియలో మొదటిగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు ఉంటుందన్నారు. అనంతరం 8.30 గంటల నుంచి ఈ.వి.ఎం.ల లెక్కింపు ప్రారంభమవుతుందన్నారు. కౌంటింగ్ సిబ్బంది అందరూ అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొననున్నారని తెలిపారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ ఏజంట్లకు కౌంటింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు. కనుపర్తిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పార్కింగ్ వసతి ఏర్పాటు చేశామన్నారు. పాఠశాలనుంచి కౌంటింగ్ కేంద్రమైన ప్రియదర్శిని కళాశాలకు ప్రత్యేక మినీ బస్సుల సౌకర్యం కల్పించామన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొనే సిబ్బంది అందరికీ అన్ని వేళలా అవసరమైన అల్పాహారం, స్నాక్స్, భోజన, త్రాగునీరు వసతి కల్పించనున్నామని తెలిపారు. సమావేశంలో అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏజెంట్లు, ఎఆర్‌ఒలు శర్మద, దేవీకుమారీ, వెంకటేశ్వరరావు, వెంకట రమణ, డి.టి. మాధవి, స్వర్ణ, చక్రపాణి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్ వికాస్ మర్మత్



మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరరావు

ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-కందుకూరు : ఈనెల 4న ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి కౌంటింగ్ ఏజెంట్లకు కందు కూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం శిక్షణ నిర్వహించారు. కూటమి నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఏజెంట్లకు పలు సూచనలు చేశారు. కౌంటింగ్ జరిగేటప్పుడు ప్రతి ఏజెంట్ అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. బూత్‌ల వారీగా వివియం మిషన్ నెంబర్లను, అలాగే పోలైన ఓట్లను తప్పకుండా సరిచూసుకోవాలన్నారు. టెక్నికల్‌గా ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే చీఫ్ ఏజెంట్ లేదా లీగల్ టీమ్‌కు తెలియజేయాలన్నారు. వైసిపి ఏజెంట్లు కావాలనే రెచ్చగొట్టేలా వ్యవహరించే అవకాశం ఉందన్నారు. అలాంటి సందర్భాల్లో సంయమనం పాటించడంతోపాటు అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. లీగల్ కమిటీ సభ్యులు చిడిపోతు హరికష్ణ, బెజవాడ కష్ణయ్య, వలేటి శ్రీధర్ నాయుడు ఏజెంట్లకు అవగాహన కల్పించారు. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ సీనియర్ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉన్నం వీరాస్వామి పాల్గొన్నారు.

ఎగ్జిట్ పోల్స్‌పై ఉత్కంఠ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే పార్టీ ఏదని అంచనా వే సేందుకు సర్వే సం స్థలు విడుదల చేసిన ఎగ్జిట్ పోల్స్ ఉత్కంఠను రేపుతున్నాయి. ఈ ఎన్నికల ఫలితాలు హోరాహోరీగా ఉంటాయని కొన్ని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. కాగా కొన్ని సర్వే సంస్థలు టిడిపి వైపు, మరికొన్ని వైసిపి వైపు మొగ్గుచూపాయి. తమ పార్టీకి అనుకూలంగా అంచనాలు వేసిన ఎగ్జిట్ పోల్స్ ను పరిగణలోకి తీసుకున్న వైసిపి కార్యకర్తలు సర్వేప ల్లి నియోజ కవర్గంలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధి స్తారని భావిస్తున్నారు. మాజీ మంత్రి సో మిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి భారీ మెజారిటీ సాధిస్తారని టిడిపి శ్రేణులు డంకా బజాయిస్తుండడం గమ నార్హం. ఈ నేపథ్యంలో ఇరుపార్టీల కార్యకర్తలు తమ నాయకుల విజయావకాశాలపై ఎవరికి వారే ధీమాగా ఉన్నారు.ఎగ్జిట్‌పోల్స్‌పై బెట్టింగులు కాస్తుండడం గమ నార్హం. ఎవరి హడాహుడి ఎలా ఉన్నా వాస్తవ ఫలితాలు తెలి యాలంటే 4వ తేదీ వరకూ ఆగాల్సిందే. ఈ నేపథ్యంలో సర్వేపల్లి నియోజకవర్గంలో ఫలితాలపై ఉత్కంఠ కొనసాగుతోంది.

మహీధర్‌రెడ్డితో 'బుర్రా' భేటి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డిని వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. మహీధర్ రెడ్డి క్యాంప్ కార్యాలయానికి వచ్చిన బుర్రా మధుసూదన్ యాదవ్ మహీధర్ రెడ్డి మధ్య ఇటీవల జరిగిన ఎన్నికల గురించి చర్చలు జరిగాయి. నియోజ కవర్గంలో జరిగిన ఎన్నికల పనితీరుపై చర్చించుకోవడం జరిగింది. నాలుగో తేదీ జరిగే ఓట్ల లెక్కింపులో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కూడా వీరిద్దరూ చర్చించుకున్నట్లు సమాచారం.



కటారి తిరుపాలు సేవలు స్ఫూర్తిదాయకం

'పది' విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు ప్రదానం


ప్రజాశక్తి-నెల్లూరు : ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు విద్యాబోధనలు చేస్తూ, ఐదుగురు అన్నదమ్ములను ఉన్నత చదువులు చదివించి వారి జీవితానికి బంగారు బాటలు వేసిన కటారి తిరుపాలు సేవలు నేటితరం వారికి స్ఫూర్తిదాయకమని నగర ప్రముఖులు పేర్కొన్నారు. ఆదివారం డాక్టర్ మాదాల వెంకటేశ్వరరావు, డాక్టర్ సుజాతమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారు మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్లో పదోతరగతి 550 మార్కులు పైన సాధించిన వారికి నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. గత 20 ఏళ్ల నుంచి కటారి తిరుపాలు స్మారక టాపర్స్ అవార్డ్స్ ప్రధానోత్సవం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ ఏడాది నగరంలోని ఐఎంఎ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా డాక్టర్ మాదాల వెంకటేశ్వరరావు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ మేనమామ ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఐదుగురు అన్నదమ్ములు చదివించి ఉన్నత స్థాయికి తీసుకొచ్చారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం సామాజిక సేవ లో భాగంగా ఈ విద్యా మహా యజ్ఞాన్ని మా వంతు సహకారం అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన నారాయణ గ్రూప్స్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి చేతుల మీదుగా పది పరీక్షల్లో 594 మార్కులు సాధించిన కెఎన్ఆర్ హైస్కూల్ విద్యార్థిని కె.స్వాతి శ్రీనిధికి,592 మార్కులు సాధించిన వైవిఎం హైస్కూల్ విద్యార్థిని జస్వంత్ రెడ్డికి, 590 మార్కులు సాధించిన కెన్ఆర్ హైస్కూల్ విద్యార్థి సిహెచ్ ఆదిత్య శ్రీకి వరుసగా ప్రథమ , ద్వితీయ , తృతీయ నగర ప్రోత్సాహకాలుగా రూ. 5 వేలు, 4 వేలు, 3 వేలు అందజేశారు. అనంతరం డాక్టరు జెట్టి శేషారెడ్డి విజ్ఞన కేంద్రం చైర్మన్ చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ కటారి తిరుపాలు ఎంతో మంది విద్యార్థులకు చదువులకు ఆర్థిక ప్రోత్సాహం ఇచ్చారని, అటువంటి వ్యక్తి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ట్రస్టు సభ్యులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. డాక్టరు రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల సూపరిం టిండెంట్ డాక్టర్ బి. రాజేశ్వరరావు, మాట్లాడుతూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపిస్తూ తమ జీవిత లక్ష్యాన్ని అధిగమించేందుకు చదువుకోవాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలోమాజీ రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ అశోక్ ,డాక్టర్ సుజాతమ్మ , మాదాల వెంకటకష్ణ ,మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు ప్రసంగించారు. అనంతరం 96 మంది విద్యార్థులకు ప్రతి ఒక్కరికి రూ.2 వేలు ఒక బ్యాగు, ఫైలు మెమెం టోలు అందజేశారు. ఈ కార్యక్రమానికి సమన్వయ ఎకర్తగా కమతం సుబ్బారావు వ్యవహరించారు. చివరగా డాక్టర్ మాదాల రాజేష్ వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. కార్యక్రమంలో కె.ఎన్.ఆర్ హైస్కూల్ ప్రధానో పాధ్యాయులు విజయప్రకాష్, ఆర్ఎస్ఆర్ ప్రధానోపాధ్యాయులు మధుసూదన్‌రావు, వైవిఎం హైస్కూల్ ప్రధానో పాధ్యాయులు తిరుమలరాజు , ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, రామ్మోహన్‌రావు, వెంకట్రెడ్డి, డాక్టర్ మాదాల రూపేష్ డాక్టర్ మేఘన పాల్గొన్నారు.



విద్యార్థులతో నిర్వాహకులు

బెట్టింగుల జోరు..!

ప్రజాశక్తి-కందుకూరు : ఓట్లు లెక్కింపుకు సమయం సమీపించడంతో బెట్టింగుల జోరు పెరిగింది. ఎక్కడ చూసినా కాయ్ . రాజా.. కాయ్ చర్చ జరుగుతోంది. కందుకూరు శాసనసభ నియోజకవర్గంలోని ఏ ఊర్లో చూసిన ఇప్పటికీ గెలుపు ఓటములపై పందేలే మాటలే వినిపిస్తున్నాయి. ప్రధాన పార్టీల శ్రేణులు తమ పార్టీ గెలుస్తుంది అంటే తమ పార్టీ నే గెలిచి తీరుతుందని పందాలు కడుతున్నారు. ఈ పందేలలలో రెండు రకాలు నియోజకవర్గం లో ఏ పార్టీ అభ్యర్థి గెలుపు గుర్రం ఎక్కుతాడనేది ఒక రకం పందెం అయితే రాష్ట్ర స్థాయిలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది అనేది మరో రకం పందెం.. మళ్లీ జగన్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని వైసిపికి చెందిన వారు పందెపు సవాళ్లు విసు రుతుంటే కాదు.. కాదు టిడిపి అధికార పగ్గాలు చేజిక్కించుకుంటుందని సైకిల్ రాయుళ్ల ప్రతి సవాళ్లు విసురుతున్నారు. ఇంటూరి నాగేశ్వరరావు గెలుపు తథ్యమని టిడిపి కార్యకర్తలు సవాళ్లకు సై అంటుంటే బుర్ర మధుసూదన్ యాదవ్ గెలుపు గుర్రం ఎక్కి తీరుతారని వైసీపీ శ్రేణుల నుంచి సవాళ్లు, పందాలు కాస్తున్నారు. వైసిపితో పోలిస్తే టిడిపి రాయుళ్ల పందేలకు ఎక్కువగా సై అంటున్నారు. ఒక రూపాయికి ఒకటిన్నర కాస్తామంటూ సైకిల్ రాయుళ్ల ఊపులో ఉన్నారు. ఒంగోలు నగరానికి చెందిన కొందరు సైకిల్ రాయుళ్లు కూడా ఈ నియోజకవర్గ లోని కరేడు వంటి చోట్ల పందాలకు దిగుతున్నారు.. ఎవరు ఓడిన మరెవరు గెలిచినా దళారులకు పోయేది ఏమీ లేదు. ఏ వైపు వారు గెలిచిన పైసా ఖర్చు లేకుండా తమకు కమిషన్ వస్తుందని ఆశతో దళారులే పందాలను విపరీతంగా ప్రోత్సహిస్తున్నారు. అక్కడ పార్టీ 50 లక్షల రూపాయలు పందెం కాయడానికి సిద్ధంగా ఉన్నారు. ఇక్కడ పార్టీ 40 లక్షలు పందెం కాయడానికి రెడీగా ఉందంటూ దళారులు రెచ్చగొడుతున్నారు. అసలు విషయం ఏమిటంటే దళారులు ఎంతగా ప్రోత్సహి స్తున్నప్పటికీ అధిక శాతం పందాలు మాటలకే పరిమితమవుతున్నాయి. చివరి వరకు రంగంలోకి డబ్బులు తెచ్చి పందేలు కట్టే వారి సంఖ్య స్వల్పంగానే కనిపిస్తుంది. ఇలా నియోజకవర్గంలో గానీ అటు రాష్ట్రస్థాయిలో గానీ గెలుపు ఓటముల స్పష్టంగా లేవని విశ్లేషణలో అంచనాలు వేస్తుండటంతో పందాలు కాసేవారు వెన కాడుతున్నారు. కందుకూరు నియోజకవర్గంలోని గెలుపు ఓటములు తేడా స్వల్ప మెజార్టీ ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తుండటంతో పందేలు మాటలకే తప్ప చేతుల్లో కనిపించడం లేదు. టిడిపి గాలి బలంగా వీచినా 1983 –85 లోను 94 లోను ఈ నియోజకవర్గంలో విజేతల ఆధిక్యత తక్కువే. గత శాసనసభ ఎన్నికల్లో మాత్రం వైసిపి అభ్యర్థి దాదాపు 15 వేల ఆధిక్యత తెచ్చుకున్నారు. నియోజకవర్గ చరిత్రలో ఇదే అత్యధిక ఆధిక్యతగా నిలిచింది.



ఎండలు భగభగ..

ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి..

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

ఎండలు భగభగ మండుతున్నాయి. ప్రజలు బయట తిరగలేక.. ఇంట్లో ఉంటే ఉక్కపోతకు ఉండలేక ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. వద్ధులు, పసి పిల్లల పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. మే నెల చివరివారం నుంచి విపరీతమైన ఎండల కారణంగా ప్రజలు అల్లాడిపోతున్నారు.ఉదయం 10 దాటిందంటే బయటికి రావాలంటే హ డలిపోతున్నారు. ఒక ప్రక్క ఫ్యాను తిరుగుతున్న గాలి రాక చెమటలు పడుతుండటంతో ప్రజల్లో ఆందోళన మొదలైంది. అప్పుడప్పుడు కరెంటు సరఫరా నిలిచిపోతుండటంతో మరింత ఇబ్బంది పడుతున్నారు. జిల్లాలో మునుపెన్నడు లేనివిధంగా ఎండలు కాస్తున్నాయి. దాదాపు 46.69 డిగ్రీలు పైబడి గరిష్ట ఉష్ణోగ్రత నమోదవుతున్నాయి. ఈనెల 10వ తేదీ వరకు ఎండలు ఇలాగే ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఎండల తీవ్రత రోజు రోజుకు పెరుగుతుండడంతో ఏపీ రియల్ టైం గవర్నెన్స్ కూడా ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. వడగాల్పుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.



మాట్లాడుతున్న ఎంపి విజయసాయిరెడ్డి

వైసిపిదే అధికారం..

వైసిపి పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్రంలో తిరిగి మళ్లీ వైసిపి ప్రభుత్వ పాలన కొన సాగుతుందని, అదే సమయంలో నెల్లూరు పార్లమెంటు స్థానంతోపాటు, దాని పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాలను వైసిపి కైవసం చేసుకుంటుందని ఆ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి జోస్యం చెప్పారు. నగరంలో రామ్మూర్తి నగర్ లోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎన్నికల ఏజెంట్లతో కౌంటింగ్ రోజు అనుసరించాల్సిన తీరుపై జిల్లా పార్టీ అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, న్యాయవాది మలిరెడ్డి శ్రీనివాసులుతో కలిసి సమావేశం నిర్వహించారు.కౌంటింగ్ రోజున అప్రమత్తంగా ఉండాలని వారికి దిశా నిర్దేశం చేశారు. పోస్టల్ బ్యాలెట్ దగ్గర నుండి ఈవిఎం దగ్గర కౌంటిగ్ రోజున ఏదైనా సమస్య వస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని చెప్పారు. కౌంటింగ్ మొదలైనప్పటి నుండి చివరి వరకు అక్కడే ప్రతీది క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. జగన్ మోహన్ రెడ్డి నేతత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రానుందని,అందులో ఎటువంటి సందేహం లేదన్నారు. పార్లమెంటు పరిధిలో ఎన్నికల రోజు నాడు చాలా బూత్ లను పరిశీలించానని ప్రజలు మన పార్టీ పట్ల అను కూలంగా ఉన్నారన్నారు.ఈ ఎన్నికల్లో పార్టీ కోసం పని చేసిన బూత్ ఏజెంట్లకు పార్టీ కార్యకర్తలకు ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు.

విద్యుత్ సమస్య తీవ్రం

ప్రజాశక్తి-గుడ్లూరు : గుడ్లూరులోని మామిడి చెట్ల దగ్గర విద్యుత్ సరఫరా సక్రమంగా జరగటం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. గత నెల రోజులుగా లో ఒల్టేజీ సమస్య వల్ల ఫ్యాన్లు సరిగా పనిచేయడం లేదన్నారు. అసలే తీవ్రమైన ఎండలు ఉక్కపోత కారణంగా చిన్నారులు ముసలి ముతక వారు ఇంట్లో ఉండలేక బయటకు రాలేక ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. విద్యుత్ అధికారులు దష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా ఫలితం కనిపించలేదన్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలన్నారు.



శ్రీనివాసులుకు సన్మానం

ప్రజాశక్తి- కందుకూరు : శింగరాయకొండలో వాసవి క్లబ్ యూత్, వాసవి క్లబ్ వనిత, వాసవి క్లబ్ న్యూ ఆధ్వర్యంలో సేవా హదయ రవ్వా శ్రీనివాసులుకి గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకున్న సందర్భంగా ఆదివారం ఘనంగా సన్మానించారు. వాసవి క్లబ్ ఆఫీసర్ పబ్బిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ కందుకూరు వాస్తవ్యులు కందుకూరు వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు గత 15 ఏళ్లుగా వారు చేస్తున్న వివిధ రకాల సేవలను గుర్తిస్తూ ఈ గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వారిని సన్మానించుకొనే అవకాశం కలిగినందుకు వారికి ధన్యవాదాలు తెలిపామన్నారు.సేవా హదయ డాక్టర్ రవ్వా శ్రీని వాసులు మాట్లాడారు. శింగరాయకొండ వాసవి క్లబ్ సభ్యులకు అభినందలు తెలిపారు.



మీడియా సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-బిట్రగుంట

ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా చేస్తున్న సేవలు అభినందనీయమని బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నూకతోటి శ్రీనివాసులు పేర్కొన్నారు. మన ఊరు – మన మీడియా కార్యక్రమంలో భాగంగా ఆదివారం బిట్రగుంట రైల్వే హాస్పిటల్ వెనక ఉన్న బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ క్రీడా మైదానంలో బోగోలు మండలంలో పనిచేస్తున్న ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా సోదరులను అసోసియేషన్ అధ్యక్షులు సర్జన్ రాజ్ ఆధ్వర్యంలో బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పి జీవన్ కుమార్ ప్రత్యేక ట్రేడ్ చర్చలు జరిపారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు నూకతోటి శ్రీనివాసులు, అధ్యక్షులు సర్జన్ రాజ్, ఫౌండర్ ప్రెసిడెంట్ కందుకూరి శ్రీనివాసులు, ట్రెజరర్ పిల్లి జీవన్ కుమార్, డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధి లాగా పనిచేస్తున్న మీడియా చేస్తున్న సేవలు అమోఘమని, సంఘంలో ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి సమస్యల పరిష్కారానికి మీడియా కీలకపాత్ర వహిస్తుందని తెలిపారు. బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న పలుసేవా కార్యక్రమాలకు మీడియా సోదరులు వెన్నుదండి ఉన్నారని, వారికి బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ తరఫున ధన్యవాదాలు తెలుపుతామన్నారు. కార్యక్రమంలో మీడియా సోదరులు వై.రవిచంద్ర, వై ప్రభాకర్ రెడ్డి, నవీన్, శ్రీనివాసులు, కె.శ్రీనివాసులు, టి.ఎస్టేల, సుబ్బరాయుడు, వై సంజయ్, అసోసియేషన్ సభ్యులు మస్తాన్ శ్రీనివాసులు, ఎస్ కె జిలాని, అరుణ్ కుమార్, శ్యామ్ సుధాకర్, ఎఫ్ ఎ రాజు, శేఖర్ బాబు, బర్నాడ్, అసోసియేషన్ సభ్యులు, రైల్వే ఆర్‌పిఎఫ్ సిబ్బందిబి విశ్రాంతి ఉద్యోగులు, యువత తదితరులు పాల్గొన్నారు.

మోదీ వ్యాఖ్యలు విచారకరం

ప్రజాశక్తి-కావలి

2024 సార్వత్రిక ఎన్నికల చివరి విడత ప్రచారంలో భాగంగా మోదీ, 1982లో గాంధీ సినిమా వచ్చే దాకా గాంధీ గురించి దేశప్రజలకు తెలియదని, కాంగ్రెస్ పాలనా కాలంలో గాంధీజీని ప్రమోట్ చేయకపోవడం విచారకరమని బాధను వ్యక్తం చేస్తూ మాట్లాడడం విడ్డూరంగా ఉందని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మహిళా సామాజిక కార్యకర్త చాకలికొండ శారద పేర్కొన్నారు. బిజెపి ఒటమికి భయపడుతున్నట్లుగా మోదీ దేశప్రజలకు ఆయన మాటలు అర్థం అవుతున్నాయన్నారు. ఇది దేశ ప్రధాని హోదాకు తీరని అవమానం అని, జాతీయోద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చి, శాంతి యుతంగా సత్యాగ్రహం, అహింస, ఆయుధాలుగా నడిపి, ఆంగ్లేయులు భారతీయులు అరెస్టు చేసినా చలించక దేశ స్వాతంత్య్ర సాధనకు పోరుసల్పిన జాతిపిత గాంధీజీ గురించి ప్రపంచానికంతటికీ తెలుసునని, స్వాతంత్య్ర సాధన తర్వాత, గాంధీజీని గాడ్సే అనే హిందూత్వవాది హత్య చేశాడని కూడా దేశప్రజలకు ఎందుకు తెలియదన్నారు. ఆ మాత్రం కూడా ఆయన తెలియదా.. దేశప్రధానిగా మోదీకి.. ఇది దేశప్రజలకే గాక, ప్రధాని హోదాకే అప్రతిష్ట, అవమానకరమన్నారు. ప్రతిపక్ష కూటమిలోని కాంగ్రెస్‌ను విమర్శించడానికి ఇంతకన్నా ఏ విషయమూ లేదా.. అని ప్రశ్నించారు. దానిని ప్రజాతంత్ర వాదులు, దేశ ప్రజలంతా కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా తీవ్రంగా ఖండించాలని సి.శారద పిలుపునిచ్చారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ప్రజాశక్తి కోవూరు

పాఠశాలల్లో తాము చేసిన అల్లరి పనులు పాఠశాలలో ఉపాధ్యాయులతో తాము ప్రవర్తించిన తీరు, ఉపాధ్యాయులు బోధించిన వ్యవహారం తదితర విషయాలపై 1983-84 సంవత్సరంలో స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థినులంతా 40 సంవత్సరాల తర్వాత ఒభ చోటున చేరి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు తమ పాఠశాలలో ఏ బెంచ్లో కూర్చున్నామని, ఏయే కార్యక్రమాలు చేశామని ఒకసారి గుర్తుకు తెచ్చుకున్నారు. ఆదివారం ఈ విద్యార్థినులంతా కోవూరులోని ఒక ప్రయివేట్ అతిథి గృహంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసుకుని సంతోషంగా తమ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ప్రస్తుతం వారంతా ఏయే రంగంలో ఉన్నారు. ఎక్కడ స్థిరపడ్డారని ఒక్కసారి గుర్తుకు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు తమకు చదువు చెప్పిన పాఠశాలకు ఏమైనా చేయాలని, ఈ సందర్భంగా వారు నిర్ణయించుకున్నారు. కార్యక్రమంలో పదవ తరగతి స్వర్ణ, నాగలక్ష్మి, పార్వతి, బి.జ్యోతి, కామారి, గీత, సీహెచ్ జ్యోతి, సుభాషిణి. ఆదిలక్ష్మి, మాధవి, భాను, రత్న, పి. జ్యోతి, అమ్మణ్ణి. రాజేశ్వరి, తదితరులు ఉన్నారు.

మేకపాటి గెలుపు ఖాయం

ప్రజాశక్తి-ఉదయగిరి

రానున్న ఎన్నికల ఫలితాలలో ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఘనవిజయం సాధించడం ఖాయమని మండల కోఆప్షన్ సభ్యులు సుభాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4న మంగళవారం వెలువడమన్న ఫలితాలలో ఉదయగిరి నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఘన విజయం సాధించడం తథ్యమన్నారు. నియోజకవర్గ వైసిపి గెలుపు ఎప్పుడు నియోజకవర్గ ప్రజలు ఖాయం చేసి ప్రతి గ్రామంలో ప్రజలు ఆయనను గడపగడపలో ఆశీర్వదించారన్నారు. మేకపాటి కుటుంబంపై ఉన్న ప్రేమ ఆదరణ నేడు గెలిచే గెలుపునకు నిదర్శనమన్నారు. మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని నెల్లూరు జిల్లా ఎంపిగా విజయసాయిరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధి చేసేందుకు వైసిపి జెండాను ఉదయగిరి కోటపై మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఎగర వేస్తారని సుభాని ఆశాభావం వ్యక్తం చేశారు.



కళ్యాణ మహోత్సవం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని రాజవోలు గ్రామంలో చిట్టమూరు.వెంకటరెడ్డి చిట్టమూరు.సుగుణమ్మ దంపతులు ధర్మకర్తలుగా ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి సందర్భంగా సువర్చలాదేవి సహిత శ్రీ అభాంజనేయ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని పప్రథంగా ఘనంగా నిర్వహించారు. రాజవోలు గ్రామంలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని శ్రీ అభయాంజనేయ దేవస్థానంలో రాజవోలు గ్రామ ప్రజల సహకారంతో ప్రత్యేక కళ్యాణ మహోత్సవం, పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో రాజవోలు గ్రామానికి చెందిన మంతు.రామకృష్ణారెడ్డి, గొల్లప్రోలు రవి, మంతు ప్రేమ్‌నాథ్ రెడ్డి దంపతులు, గ్రామపెద్దలు ముంగుమూరు వెంకటరెడ్డి, సూరం.ప్రసాద్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గొల్లప్రోలు నరసయ్య యాదవ్ తదితరులు ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొనగా గాలిబోయిన రమణయ్య, మంతు ప్రభాకర్ రెడ్డి ఉభయ దాతల ఆధ్వర్యంలో గొప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అభయాంజనేయ స్వామి జన్మదినం సందర్భంగా నిర్వహించిన ఈ ప్రత్యేక కళ్యాణ మహోత్సవ కార్యక్రమం గురించి స్వామివారి కీర్తి ప్రాముఖ్యత గురించి పూజారి చంద్రశేఖరశర్మ భక్తులకు వివరించారు. కార్యక్రమానికి రాజవోలు గ్రామప్రజలు హనుమాన్ భక్తులు భారీగా హాజరయ్యారు.

అనారోగ్యాలకు కేరాఫ్ 'ఉదయగిరి'

- డ్రెయినేజీ వ్యవస్థ లేక రోడ్లపైనే నీరు
- ఇళ్ల మధ్య ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్త
- విషజ్వరాలు ప్రబలుతాయని ప్రజల ఆందోళన

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరిలోనే పారిశుధ్య పరిస్థితి చూస్తే పేరు గొప్ప.. ఊరు దిబ్బ.. అనే సామెత కళ్ల ముందు కదలాడక తప్పదు. పేరుకు మేజర్ పంచాయతీ అయినప్పటికీ ఎక్కడి చెత్త నిలువలు అక్కడే. వర్షం కురిస్తే నీరు పోవడానికి డ్రెయినేజీలు లేక రోడ్ల మీదే మడుగులను తలపిస్తూ నిలబడ్డ వర్షపు నీళ్లు అనారోగ్యానికి ఆనవాళ్లుగా నిలుస్తున్నాయి. చినుకు పడిందంటే ఎక్కడి నీరు అక్కడ నిల్వ ఉండిపోయి దోమల వ్యాప్తి ప్రబలుతోంది. బాలాజీ నగర్ సినిమా హాల్ సెంటర్, యాదవ వీధి, నాగుల బావి మునగల బావి, సూర్య స్కూల్ సెంటర్, దేవాలయవీధి, యూనియన్ రోడ్డు అరుంధతీయ పాలెం ఇలా ఒకటేమిటి.. ఎక్కడ చూసిన డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో నాలుగు చినుకులు పడితే వర్షపు నీటితో కలిసి మురుగునీరు రోడ్లపై ప్రవహించాల్సిందే. ముఖ్యంగా సిపిఎం కార్యాలయం అరుంధతీయపాలెం హైస్కూల్ సమీప ప్రాంతాలు పలు వీధుల్లో చెత్త నిల్వలతో దుర్వాసనతో దర్శనం దానికితోడు ఇళ్ల మధ్యలో అక్కడక్కడ ఖాళీ స్థలాలు ఎక్కువగా ఉన్నందున స్థలం యజమాను ల నిర్లక్ష్యం లేకపోవడంతో అవి డంపింగ్ యార్డులుగా దర్శనమిస్తున్నాయి. ప్రధానంగా పట్టణంలో డ్రెయినేజీ వ్యవస్థ లేక ఎక్కడ పడిన వర్షం అక్కడే నిల్వ ఉండి దోమల నివాస స్థావరాలుగా ప్రతీవాడలో రోడ్లపై వర్షంనీరు దర్శనమిస్తుంటాయి. ఖాళీ స్థలాలలో వాటిలో పిచ్చిమొక్కలు, కంపచెట్లు పెరగడంతో పాటు ఇండ్లలో తిన్న వ్యర్థాలు వాటి కవర్లు విరిగిపోయిన ప్లాస్టిక్ బట్టపెట్టేలు పాత వస్తువులు వంటివన్నీ పారవేస్తున్నారు. వర్షం పడగానే వాటిలో నీరు చేరి ప్రమాదకరమైన డెంగీ, మలేరియా వ్యాధులకు కారణమయ్యే దోమలు ప్రబలుతున్నాయి. ఈ ఖాళీస్థలాల చుట్టుపక్కల నివాసముంటున్న ఇళ్లలో డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు ప్రభలమౌతాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.





రోడ్డుపై నిలిచిన నీరు ఖాళీ స్థలంలో ఏపుగా పెరిగిన చెట్లు, చెత్త సిపిఎం కార్యాలయం పక్కన పేరుకున్న చెత్త

దస్తగిరి అహ్మద్, జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు

పట్టణ పారిశుధ్యంలో లోపాలు..



పట్టణంలో 16వ వార్డులో ఖాళీస్థలాలు ఎన్ని ఉన్నాయి. వీటిలో అధికారికంగా ఎన్ని స్థలాలు గుర్తించారు. గుర్తింపు లేని ఖాళీస్థలాలు మరెన్ని ఉన్నాయి ఇటీవల అధికారులు పారిశుధ్యం మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించినా ప్రజలు మాత్రం పెదవి విరుస్తున్నారు. ఖాళీ జాగాలపై ప్రత్యేక దృష్టి సాధించారా లేదా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇలా చేస్తే పారిశుధ్యం మరింత మెరుగుపడుతోందని ప్రజలు కూడా చర్చించుకుంటున్నారన్నారు.

స్థానికులు, గడ్డం ప్రభుదాస్



డ్రెయినేజీ పారిశుధ్యం దోమల నియంత్రణపై అధికారులు ప్రత్యేక దృష్టి అత్యంత ముఖ్యమన్నారు. డ్రెయినేజీ వ్యవస్థ లేక ఇళ్లల్లోకి మురుగునీరు చేరుతున్న దుస్థితిని మార్చాలని దోమలతో విషజ్వరాలు వచ్చినప్పుడే హడావుడి చేసే వైద్య, శాఖల అధికారులు శాశ్వత నియంత్రణపై శ్రద్ధ చూపడం లేదు. దోమల కారక లార్వాలు ఖాళీ స్థలాల్లోని మురుగునీటిలో అలాగే ఉండి పోతున్నాయి. వాతావరణంలో మార్పులు రాగానే విజృంభిస్తున్నాయి. శాశ్వత ప్రాతిపదికన చర్యలు ఉండడం లేదని వాటిపై ప్రత్యేక దృష్టి ఉంచాలన్నారు.

సిపిఎం మండల కార్యదర్శి, ఫర్దిన్ భాషా



ఎన్ని ప్రభుత్వాలు మారిన ఎంతమంది అధికారులు వచ్చినా ఉదయగిరి డ్రెయినేజీ వ్యవస్థ బాగుపడక పోవడం ఉదయగిరి ప్రజలకు శాపంగా మారింద న్నారు. డ్రెయినేజీ వ్యవస్థ మెరుగుపడితే కానీ రోగుల సంఖ్య తగ్గదని అధికారులకు పాలకులకు తెలిసినప్పటికీ ఆ విషయంపై మాత్రం దృష్టి పెట్టకపోవడం బాధాకరమని పంచాయతీ వారికి ఎన్ని సార్లు చెప్పిన చెత్త నిలువలు తీయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వచ్చే నాయకులు ఎవరైనా ఉదయగిరి ప్రధాన సమస్య అయిన డ్రెయినేజీ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించి పారిశుధ్యం నిర్మూలన లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఐ ప్రభాకర్

కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ (చేజర్ల)

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ 4వ తేదీన ప్రారంభం కానున్న దశలో చేజర్ల మండలంలోని పలు వివాదాస్పద ప్రాంతాలైన చేజర్ల, ఆదురుపల్లి, నాగుల వెల్లటూరులో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మండలం మొత్తం నిఘా ఉంచామని, ఎటువంటి ర్యాలీలు గానీ, ధర్నాలు గాని, బాణసంచా పేల్చడం వంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని, అలా చేసిన యెడల వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



కాలువల్లో చేరిన నీరు

ఉరుములతో మోస్తరు వర్షం..

ప్రజాశక్తి-వరికుంటపాడు


వారం రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. ఉక్క పోతకు తట్టుకోలేకపోతున్నా ప్రజలకు ఆదివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో పెద్ద ఉరుములు మెరుపులతో కూడిన మోస్తరు వర్షం పడింది. ఈ వర్షం రైతులకు, పంటలకు ఊరటనిచ్చింది. మూగజీవాలకు దప్పిక తీర్చేందుకు వాగులు వంకలు చెరువులకు వర్షపు నీరు చేరింది. ఈ వర్షం ఇలాగే ఓ రెండు మూడు రోజులు పడితే వాతావరణం చల్లబడి ఎండల నుండి ఉపశమనం కలుగుతుందని గ్రామస్తులు అంటున్నారు.

నేడు 'ఎంఎస్ఆర్'లో ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-కావలి



కావలి పట్టణం కో-ఆపరేటివ్ కాలనీలోని ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో సోమవారం క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ బెంగుళూరు వేదికగా ఉన్న రైనెక్స్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్ వారు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ కాలేజీలో నిర్వహిస్తున్నారని, ఇన్సైడ్ సేల్స్ స్ట్రాటెజిస్ట్‌గా జాబ్ రోల్ ఉంటుందని తెలిపారు. గ్రూప్ డిస్కషన్, పర్సనల్ రౌండ్ పూర్తి చేసుకొని ఎంపికైన వారికి వార్షిక వేతనం రూ.5.2 లక్షలు ఉంటుందని తెలిపారు. ఏ కాలేజీలో అయినా సరే డిగ్రీ లేదా పీజీ ఉత్తీర్ణులు అయిన వారు తమ బయోడేటాతో ఈ ఎంపికల్లో పాల్గొనవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 7893679141, 9000660259, 7995042958 నెంబర్లలో సంప్రదించవచ్చని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



మేకపాటి పరామర్శ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

సంగం మండలం తరుణవాయి వైసిపి నాయకులు తుంగా దయాకర్‌రెడ్డి ఆదివారం మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను ఆత్మకూరు వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి పరామర్శించారు. నెల్లూరులోని వారి నివాసంలో తుంగా దయాకర్ రెడ్డి కుమారుడు మాజీ జెడ్‌పిటిసి సభ్యులు తుంగా ఇందూదర్ రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంఎల్ఎ మేకపాటి ఆయన మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబసభ్యులు మనోధైర్యంతో ఉండాలని వారికి తెలిపారు.

గోడౌన్‌ల నిర్మాణం జరిగేనా..


- ఆవేదనలో రైతన్నలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

జిల్లాలో మార్కెట్ కమిటీలు వసూళ్లపై నిలిపిన దృష్టి రైతులకు సేవలు అందించడంపై చూడడం లేదు. జిల్లాలో ఆత్మకూరు, కావలి, కందుకూరు, ఉదయగిరి, కోవూరు, నెల్లూరు, రాపూరులలో మార్కెట్ కమిటీలు ఉన్నాయి. వీటిలో మూడు మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలే లేవు. మిగిలిన వాటికి ఇటీవలే ఏర్పాటు చేశారు. పాలకవర్గాలు లేకపోవడంతో రైతుల సమస్యలు పట్టించుకోవడంలో నిర్లక్ష్యం కొనసాగుతుంది. పాలకవర్గాలు ఉంటే అదే అరకొర సేవలు కూడా ప్రస్తుతం అందడం లేదు. దాంతో రైతులకు ఈ మార్కెట్ కమిటీలు ఏమి చేయలేని స్థితిలో ఉన్నాయి. ప్రభుత్వానికి ఆదాయం వనరుగా మాత్రమే ఉపయోగపడుతున్నాయి.

జిల్లాలో దాదాపు ఏడు లక్షల రకరాల్లో వరి పంటే సాకుతుంది. మిగిలిన పంటలో సరే రైతుల పంటల విస్తీర్ణం పెరిగిన స్థాయిలో మార్కెట్ కమిటీల సేవలు పెరగలేదు. ఉన్న గోదాములే మూలన పడుతున్నాయి. కొత్త గోదాముల ఊసైతే చెప్పడం లేదు. రైతులు కొత్త గోదాములు వస్తే బాగుంటుందని కోరుకున్న ఆ దిశగా చలనం లేదు. ఆత్మకూరు మార్కెట్ కమిటీ పరిధిలో సమస్యలు అధికంగా ఉన్నాయి. ఈ కమిటీ పరిధిలో నాలుగు గోదాములు ఉండగా 3200 మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉంది. వాటిలో 600 మెట్రిక్ టన్నుల గోదాము రెండు దెబ్బతిని సేవలు అందించే స్థితిలో లేదు. నియోజకవర్గంలో లక్ష ఎకరాల్లో పైనే పంటలో సాగు చేస్తారు. అయితే అందుబాటులో ఉన్న గోదాములు చాలడం లేదు. దాంతో గతంలో మరో రెండు వేల మెట్రిక్ టన్నుల కోసం రైతులు విన్నపాలు చేసుకున్నారు. అయితే అవి కార్యరూపంలోకి రాలేదు. ఈ కమిటీ పరిధిలో మూడేళ్ల పరిధిలో రూ.5.75 కోట్లు ఆదాయం వచ్చింది. ప్రభుత్వం వాడేసుకుంది. రైతుల అవసరాలకు మూడేళ్లలో చేసిందేమీ లేదు.

మార్కెట్ కమిటీ	గోదాముల సంఖ్య	నిల్వ సామర్థ్యం
నెల్లూరు	09	7000
కోవూరు	11	15300
కావలి	13	18300
రాపూరు	02	1600
ఆత్మకూరు	04	3200
ఉదయగిరి	04	3600



దెబ్బతిన్న 600 మెట్రిక్ టన్నుల గోదాము

ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిధిలో 11 మార్కెట్ కమిటీలు ఉండగా 62 గోదాములు ఉండేవి. వాటి పరిధిలో 68100 మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉండేది. విభజన అనంతరం ఈ గోదాముల సంఖ్య 47కు పడిపోగా సామర్థ్యం 52600 మెట్రిక్ టన్నులకు ఈ సామర్థ్యం తగ్గింది. ఈ గోదాముల సామర్థ్యం చాలదని అదనపు గోదాముల నిర్మించాలని రైతులు కోరుతూనే ఉన్నారు. అయినా ప్రభుత్వంలో చలనం లేదు. మార్కెట్ కమిటీ పరిధిలో ఈ ఏడాది రూ.35 కోట్లు వసూలు లక్ష్యం కాగా ఇప్పటివరకు రూ.24 కోట్లు వసూలు చేశారు. వేట వచ్చే ప్రభుత్వం వాడేసుకోరా జీతాల కోసం సిబ్బంది ఎదురుచూసే పరిస్థితి ఇక రైతులు సేవలు కోసం అదనపు గోదాముల నిర్మాణం ఆలోచించే పరిస్థితి కూడా లేదు.

జెవివి ఆధ్వర్యంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

జన విజ్ఞాన వేదిక ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం వారి సహకారంతో ప్రతి రెండు నెలలకు ఒకసారి నిర్వహించే వైద్య శిబిరంలో భాగంగా ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని శ్రీ షిరిడి సాయిరాం కళాశాలలో నిర్వహించారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన వైద్య శిబిరంలో షుగర్, బిపి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలు డాక్టర్ పసుపులేటి ప్రవళిక, డాక్టర్ పులింద్ర శ్రీకాంత్‌రెడ్డిల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి షుగర్‌కు సంబంధించిన జాగ్రత్తలను రోగులకు తెలియజేశారు. షుగర్ టెస్ట్ రూ.25, ఇన్సులిన్ ఒకటికి రూ.80 వంతెన రోగులకు ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్లు పసుపులేటి ప్రవళిక మాట్లాడుతూ ఆత్మకూరులో నిర్వహించే ఈ వైద్య శిబిరం పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ అవకాశాన్ని షుగర్ వ్యాధిగ్రస్తులు, బిపి వ్యాధిగ్రస్తులు తప్పకుండా ఉపయోగించుకోవాలని తెలిపారు. కార్పొరేట్ వైద్యం పొందడం కోసం పెద్ద మొత్తం డబ్బులు ఖర్చు పెట్టుకుని వైద్యం చేసుకోకుండా తక్కువ ఖర్చుతో నిర్వహించే శిబిరంలో వైద్యం పొందాలని డాక్టర్లు కోరారు. ఈ వైద్య శిబిరం నియోజకవర్గంలోని పేద ప్రజల కోసం నిర్వహిస్తున్నట్లు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ల కోరారు. కార్యక్రమంలో టి.వరప్రసాదరావు (హెల్త్ సూపర్‌వైజర్), జెవివి నాయకులు హరికృష్ణ, మురళీకృష్ణ, లక్కు కృష్ణ ప్రసాద్, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ సంధాని, సాదిక్ హుస్సేన్, వేము పెంచలయ్య, గంగాధర్, కె.పెంచలయ్య, కాబట్టి మహేష్, గీత, కామయ్య, కృష్ణమోహన్, ఎల్ఐసి కృష్ణారెడ్డి, సామాజిక కార్యకర్త ఒంటేరు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలకు ఓపి తీసుకుంటున్న దృశ్యం



'మేకపాటి' పూజలు

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డితో కలసి రాపూరు మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం పెనుశిల లక్ష్మీనరసింహ స్వామిని మేకపాటి అభినవ్ రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. ఆదివారం రాపూరు మండలం ఎపినాపి గ్రామంలో వెలసియున్న అంకాలమ్మ తల్లి ఆలయంలో వారు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి 4వ తేదీన వెలువడే ఫలితాలలో సిఎంగా జగనన్న రెండోసారి, ఆత్మకూరు శాసనసభ్యులుగా విక్రమ్‌రెడ్డి, ఉదయగిరి శాసనసభ్యులుగా తండ్రి మేకపాటి రాజగోపాల్ రెడ్డిని అఖండ విజయం సాదిన్చాలని ప్రత్యేక ప్రార్ధనలు వారు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉదయగిరి నియోజకవర్గ యువనేత భవిష్యత్తు తరాల ఆశా కిరణం మేకపాటి అభినవ్ రెడ్డి నిర్వహించారు. వీరితో పాటు పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.



హంస వాహనంపై కామాక్షితాయి

ప్రజాశక్తి-కోవూరు

జొన్నవాడ గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి సమేంవ కామాక్షితాయి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి అమ్మవారులు హంస వాహనంపై ఊరేగారు. ఉదయం స్వామి అమ్మవార్లకు అభిషేక అనంతరం ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను మేళతాళాలతో గ్రామంలో తిరుచా ఉత్సవం జరిపించారు. గణపతి పూజ పుణ్యాహవాచనం దేవి సప్తశతి పారాయణలో నిర్వహించారు. శ్రీ చక్ర నవావరణ, పూలంగి సేవలు అమ్మవారికి జరిపించారు. స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని జరిపించారు. సాయంత్రం సామూహిక కుంకుమార్చన జరిపించారు. రాత్రికి స్వామి అమ్మవార్లను ఊరేగింపుగా తీసుకువచ్చి సింహ వాహనంపై కొలువు తీర్చారు. ప్రత్యేక పూజలు నిర్వహించి భక్త సందోహం నడుమ గ్రామ ఉత్సవాన్ని అత్యంత వైభవంగా మేళతాళాలతో బాణాసంచా కాలుస్తూ నిర్వహించారు. ఎండను సైతం లెక్కచేయకుండా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ప్రతిరోజు శాంతి హెూమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆలయ కార్య నిర్వహణ అధికారి గిరి కృష్ణ పర్యవేక్షించారు.

నేడు రావణసేవ ఉత్సవం

శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి సోమవారం రావణ సేవ వాహనంపై భక్తులకు దర్శనమిస్తారని ఆలయ కార్య నిర్వహణ అధికారి గిరి కృష్ణ పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి అమ్మవాన్న దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా పూర్తి చేద్దాం..

ప్రజాశక్తి-కావలి



కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా పూర్తి చేద్దామని కావలి ఎం.ఎల్.ఎ. రానమిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి వైఎస్ఆర్‌సిపి నాయకులకు, అభిమానులకు కార్యకర్తలకు ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో విజయం కోసం కష్టపడి పనిచేసిన వైసిపి నాయకులు, కౌంటింగ్ ఏజెంట్లూ, ఓట్ల లెక్కింపు రోజున అప్రమత్తంగా వుండాలని సూచించారు. అధికారులు నిష్పక్షపాతంగా సజావుగా ప్రక్రియ పూర్తయ్యేలా వ్యవహరిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. "ఫలితాల అనంతరం కూడా ఎక్కడా ఎలాంటి ఘర్షణ వాతావరణానికి తావులేకుండా సమన్వయంతో వుండాలని పార్టీ నాయకులను కార్యకర్తలను ఆయన కోరారు. అలాగే అధికారులు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

కోవూరు విజేత ఎవరో..

- ఉత్కంఠలో నియోజకవర్గ ప్రజలు

ప్రజాశక్తి-విడవలూరు

కోవూరు నియోజకవర్గంలో పోటాపోటీగా జరిగిన ఎన్నికల్లో ఈ సారి విజేత ఎవరో అని ప్రజలు ఉత్కంఠను వ్యక్తపరుస్తున్నారు. రాబోవు 24 గంటల్లో తేలనున్న ప్రజాతీర్పు 24 గంటల్లో వైసిపి, టిడిపి, కాంగ్రెస్ పార్టీలలో ఎవరికి పట్టం కడతారో తేలనుంది. అయితే ఏ పార్టీ వారు ఆ పార్టీకి సంబంధించి ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఓ వైపు కోవూరు ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఏడవసారి ఎంఎల్ఎగా గెలుపొందుతారని వైసిపి నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వలంటీర్ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు పాలన అందిస్తున్నారని తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి పట్టం కట్టడం జరుగుతుందన్నారు. మరోవైపు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి కోవూరు ప్రజలు ఈ సారి ఛాన్స్ ఇస్తారని టిడిపి నాయకులు చెబుతున్నారు. ప్రజలలో మార్పు వచ్చిందని కోవూరులో మహిళా ఎంఎల్ఎగా ప్రశాంతి రెడ్డి చరిత్ర సృష్టిస్తారని కూటమి అభ్యర్థులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నారపరెడ్డి కిరణ్‌కుమార్ రెడ్డి వైసిపి టిడిపి పార్టీకి గట్టి పోటీ ఇస్తూ కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్ముతున్నారని తిరిగి అధికారంలోకి తీసుకురావడం ఖాయం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రత్యేక హోదా కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఇది ప్రజల నమ్మకం అని అన్నారు. జూన్ 4న ఇచ్చే తీర్పు ఎవరికో అని ముగ్గురు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ఎవరి పక్కన ఉన్నారో.. మరి కొన్ని గంటల్లో తెలియనుంది.